

## విద్యాసాగర్‌రావు సేవలు చిరస్మరణీయం

- కేసీఆర్ పాలనలో సముచిత గౌరవం: కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ): సాగునీటిరంగ నిపుణులు, ఉమ్మడి పాలనలో నదీజలాల దోపిడీని ఎండగట్టి తెలంగాణ ప్రజల హృదయాల్లో జల విజ్ఞాన నిధిగా నిలిచిపోయిన విద్యాసాగర్‌రావు సేవలు చిరస్మరణీయమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన వాటా కోసం జీవితాన్ని ధారపోసి నీళ్ల సారుగా ప్రసిద్ధిగాంచారని గుర్తుచేసుకున్నారు. విద్యాసాగర్‌రావు వర్ధంతిని పురస్కరించుకొని ఆయన మంగళవారం 'ఎక్స్' వేదికగా నివాళులర్పించారు. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం కేసీఆర్ ఆహ్వానం మేరకు రాష్ట్ర నీటిపారుదల సలహాదారుగా అనేక ప్రాజెక్టుల నిర్మాణానికి విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారని కొనియాడారు. విద్యాసాగర్‌రావు సేవలను గుర్తించిన కేసీఆర్.. డిండి ప్రాజెక్టుకు ఆయన పేరుపెట్టారని గుర్తుచేసుకున్నారు.

### జాగృతం చేసిన మహనీయుడు: హరీశ్

సాగునీటిరంగ నిపుణుడు విద్యాసాగర్‌రావు 'నీళ్లు-నిజాలు' పుస్తకాన్ని రచించి తెలంగాణను జాగృతం చేశారని మాజీ మంత్రి హరీశ్‌రావు కొనియాడారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకొని 'ఎక్స్' వేదికగా నివాళులర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. చివరి శ్వాస వరకు సమైక్య పాలకుల జలదోపిడీని అడ్డుకున్న మహనీయుడని కీర్తించారు.

### సేవలు ఎనలేనివి: అనిల్‌కుమార్

నీటిరంగ నిపుణులు విద్యాసాగర్ రావు సేవలు చిరస్మరణీయమని ఇరిగేషన్‌శాఖ ఈఎన్సీ అనిల్‌కుమార్ కొనియాడారు. మంగళవారం జలసౌధలో విద్యాసాగర్‌రావు జయంతిని నిర్వహించారు. విద్యాసాగర్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# వాస్తవాలు మాట్లాడితే అక్కసెందుకు?

- తెలంగాణ పాలిట విలన్ కాంగ్రెస్సే
- బీఆర్‌ఎస్ సభతో కాంగ్రెస్ బెంబేలు
- కాంగ్రెస్ పాలనలో 'సమైక్య' రోజులు
- ధాన్యం లెక్కలు చెప్పలేకే విమర్శలు
- రాహుల్‌ను పట్టించుకోని హస్తం నేతలు
- కాంగ్రెస్ పార్టీలో సమైక్య తొత్తులు
- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఫైర్



హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తేతెలంగాణ): 'ఎల్కతుర్తి సభలో కేసీఆర్ చెప్పిన ప్రతి మాట అక్షరసత్యం. ఆయన ఎవరినీ దూషించలేదు. ఏ ఒక్కరి పేరు ఎత్తలేదు. కానీ కాంగ్రెస్ నాయకులు మాత్రం సభకు తరలివచ్చిన జనాన్ని చూసి బెంబేలెత్తుతున్నరు. సభ విజయవంతమైందనే అక్కసుతో కేసీఆర్‌పై ఎగిరెగిరి పడుతున్నరు' అని బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. కరెంటు, నీళ్లు, ధాన్యం కొనుగోలు, రుణమాఫీ, రైతుభరోసా, ఉద్యోగాల కల్పనలో విఫలమైన ప్రభుత్వ పెద్దలు ప్రజలను తప్పుదోవపట్టించేందుకే అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. 16 నెలల కాంగ్రెస్ పాలనలో మళ్లీ సమైక్య రాష్ట్రంలోని పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దుర్మార్గపు పాలనతో 90 మంది గురుకుల పిల్లలను బలితీసుకున్నారని ధ్వజమెత్తారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, గాదరి కిషోర్, భాస్కర్‌రావు, రవీంద్రకుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు ఎండను సైతం లెక్కచేయకుండా తండోపతండాలుగా తరలివచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సభను చూసి దిమ్మదిరిగిన ముఖ్యమంత్రి, మంత్రులు కేసీఆర్‌పై దుమ్మెత్తిపోస్తున్నారని విమర్శించారు.

### నాటి నుంచి కాంగ్రెస్‌ది విలన్‌పాత్రే

తెలంగాణను ఆంధ్రాలో కలిపి ద్రోహం చేసినప్పటి నుంచీ ఇప్పటి వరకు కాంగ్రెస్‌ది విలన్ పాత్రనేని జగదీశ్‌రెడ్డి ధ్వజమెత్తారు. '1969లో తెలంగాణ ఇవ్వాలని అడిగిన పాపానికి 400 మంది యువకులను నక్సల్స్ ముసుగులో కాల్చి చంపింది కాంగ్రెస్ కాదా? మలిదశ పోరాటంలో వందలాది మంది బిడ్డలను బలిపీఠమెక్కించింది ఎవరు? ఇప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తప్పించుకుంటున్నదెవరు? యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెట్టిన దుర్మార్గులెవరు?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.

> "కేసీఆర్ అసెంబ్లీకి పిల్లలను పంపించారని ఇష్టారీతిన మాట్లాడుతున్న సీఎం రేవంత్ వారి ప్రశ్నలకే సమాధానాలు చెప్పలేక నీళ్లు నలుముతున్నారు. ఇక, కేసీఆర్ వస్తే ఏం చెప్తారు. కాంగ్రెసోళ్లు చేతగానోళ్లనే వారి పాలనకు ఏడాదిన్నర సమయం ఇచ్చారు. కేసీఆర్ రావాల్సిన టైంలో కచ్చితంగా వస్తారు." -జగదీశ్‌రెడ్డి

> "ఛత్తీస్‌గఢ్‌లో మావోల ఏరివేత పేరిట బీజేపీ సర్కారు హత్యాకాండను సాగిస్తున్నది. కేసీఆర్ మానవత్వంతోనే ఈ దుర్మార్గాలను నిలిపివేసి చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ మాట్లాడిన తర్వాతే ఈ అంశంపై అనేకమంది నాయకులు తమ వాణిని వినిపిస్తున్నారు." -జగదీశ్‌రెడ్డి

### దొంగ లెక్కలు కాదు.. ధాన్యం లెక్క చెప్పు?

అటు కాళేశ్వరం, ఇటు కృష్ణా జలాల వినియోగంపై దొంగలెక్కలు చెప్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ సీజన్‌లో ఎంత ధాన్యం పండింది? ఎన్ని క్వింటాళ్ల వడ్లు కొన్నారు? ఎన్నివేల మంది రైతులకు బోనస్ ఇచ్చారో? చెప్పాలని జగదీశ్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. ఏడాదిన్నరలో ఏనాడూ సాగుపై సమీక్ష చేయని ఆయన ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారని విరుచుకుపడ్డారు. రుణమాఫీ విషయంలోనూ తప్పుడు లెక్కలు చెప్పి తప్పుదోవపట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### చేతగాకే కాళేశ్వరంపై నాటకం

కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతు చేతగాకే కాంగ్రెస్ సర్కారు ఎన్‌డీఎస్‌ఏ ముసుగులో నాటకానికి తెరలేపిందని జగదీశ్‌రెడ్డి దుయ్యబట్టారు. మూడు నెలల్లో పూర్తిచేయాల్సిన పనులను ఏడాదిన్నరైనా పూర్తి చేయడంలేదని విమర్శించారు. తమకు అప్పగిస్తే మూడు నెలల్లోనే అన్ని మోటర్లను నడిపించి ఉత్తమ్ నియోజకవర్గానికి కూడా నీరందిస్తామని సవాల్ విసిరారు. కృష్ణా జలాల వినియోగంలో రేవంత్ సర్కారు అసమర్థతను కేఆర్‌ఎంబీ బట్టబయలు చేసిందన్నారు.

### పైసలు లేకుంటే ప్రజల కాళ్లు పట్టుకోవాలె

రాష్ర్టానికి రాబడి తగ్గిపోయిందని చెప్తున్న ముఖ్యమంత్రి తన జేబులు నింపుకోవడంలో బీజీగా ఉన్నారని జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. అధికారంలోకి రాగానే లంకెబిందెల కోసం వెదికిన ఆయన పాలన చేతగాక అబద్ధాలు చెప్తున్నారని మండిపడ్డారు. నిజంగా ఇచ్చిన హామీల అమలు చేతగాకుంటే ప్రజల కాళ్లు పట్టుకొని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

### లక్ష్మణ్‌తో ఏనాడైనా మాట్లాడించారా?

ప్రజాస్వామ్యం గురించి బీజేపీ చెప్పడం విడ్డూరంగా ఉన్నదని జగదీశ్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రజతోత్సవ సభలో కేసీఆర్ ఒక్కరే మాట్లాడం నియంతృత్వానికి నిదర్శమని ఆ పార్టీ నేత లక్ష్మణ్ అనడం హాస్యాస్పదంగా ఉన్నదన్నారు. ఏనాడైనా మోదీ సభలో ఆయన మాట్లాడారా? అని నిలదీశారు. బీజేపీ నాయకులు కాంగ్రెస్‌తో కుమ్మక్కై బీఆర్‌ఎస్‌పై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నేతలు మల్లికార్జున్‌రెడ్డి, కడారి స్వామియాదవ్ పాల్గొన్నారు.

> "రాహుల్‌ను ఎవరూ గుర్తించడం లేదు. రాహుల్‌గాంధీ మొన్న హైదరాబాద్‌కు వచ్చి, ఏం మాట్లాడారో ఎవరికీ తెలియదు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఆయనను పట్టించుకోలేదు. కానీ, కేసీఆర్ సభ పెడితే దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. దటీజ్ కేసీఆర్." - జగదీశ్‌రెడ్డి

# కేసీఆరే.. తెలంగాణకు శ్రీరామరక్ష

- ఆయన నాయకత్వంలోనే తెలంగాణ సురక్షితంగా ఉంది
- రాష్ట్రంలో సమస్యలు గాలికొదిలి అందాల పోటీలపై సమీక్షలా?
- ఇందిరమ్మ ఇండ్లుగా డబుల్ బెడ్రూం ఇండ్లు: ఎమ్మెల్యే వివేకానంద ఫైర్



హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ): తెలంగాణ తొలి సీఎం కేసీఆరే తెలంగాణకు శ్రీరామ రక్ష అని, ఆయన నాయకత్వంలోనే తెలంగాణ సురక్షితంగా ఉంటుందని 27న జరిగిన ఎల్కతుర్తి సభతో అది మరోసారి నిరూపితమైందని కుత్బుల్లాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. కేసీఆర్‌కు దీటైన నాయకుడు తెలంగాణలో ఎవరూ లేరన్నారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ రజతోత్సవ సభతో కాంగ్రెస్ వెన్నులో వణుకు పుట్టిందని చెప్పారు. కేసీఆర్ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు దాటవేస్తున్న కాంగ్రెస్ నేతలు పిచ్చికూతలు కూస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ సభపై రేవంత్ మీడియాతో చిట్‌చాట్ చేయడం కాదని, నేరుగా మాట్లాడాలని నిలదీశారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని కేంద్రాన్ని కేసీఆర్ కోరిన వెంటనే జానారెడ్డి వద్దకు రేవంత్ వెళ్లారని దుయ్యబట్టారు.

### కాంగ్రెస్ నేతలకు మైండ్ బ్లాంక్

ఎల్కతుర్తి సభలో కేసీఆర్ చేసిన ప్రసంగంతో కాంగ్రెస్ నేతలకు దిమ్మ తిరిగి మైండ్ బ్లాంక్ అయిందని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. కేసీఆర్ పదేండ్లు ఏం చేశారని మంత్రులు పొంగులేటి, సీతక్క అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు, కార్మికులు, పెన్షనర్లు, నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గాలికొదిలేసి 'అందాల పోటీల' పేరుతో కమాండ్ కంట్రోల్ నుంచే సమీక్షలు నిర్వహిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి వైఖరిని తప్పుబట్టారు. డబుల్ బెడ్రూం ఇండ్లను ఇందిరమ్మ ఇండ్లుగా మార్చుతున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో తాగునీటి ఎద్దడి ఏర్పడినా రేవంత్‌రెడ్డి సమీక్ష కూడా నిర్వహించడం లేదని మండిపడ్డారు.

## ప్రభాకర్‌రావు బెయిల్ పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా

హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ): ఫోన్ల ట్యాపింగ్ కేసులో ముందస్తు బెయిల్ కోసం స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు దాఖలు చేసుకున్న పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో వాదనలు జరిగాయి. ప్రభాకర్‌రావును అన్యాయంగా ఈ కేసులో ఇరికించారని ఆయన తరఫు న్యాయవాది టీ నిరంజన్‌రెడ్డి వాదించారు. అనంతరం ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదిస్తూ.. ప్రభాకర్‌రావుకు బెయిల్ ఇవ్వొద్దని కోరారు. ఈ కేసులో తాను కూడా వాదనలు వినిపిస్తానని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావు చెప్పడం, తనను ప్రతివాదిగా చేర్చాలని కోరుతూ ఇంప్లీడ్ పిటిషన్ వేస్తామని సంధ్య కన్వెన్షన్ ఎండీ శ్రీధర్‌రావు చెప్పడంపై నిరంజన్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో తదుపరి విచారణను బుధవారం కొనసాగిస్తామని న్యాయమూర్తి జస్టిస్ జే శ్రీనివాసరావు ప్రకటించారు.

## 'పది' ఫలితాలు నేడే

హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ) : పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు బుధవారం విడుదలకానున్నాయి. మధ్యాహ్నం 1గంటకు రవీంద్రభారతిలో సీఎం రేవంత్‌రెడ్డి ఫలితాలు విడుదల చేస్తారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి వార్షిక పరీక్షలను నిర్వహించారు. దాదాపు 5లక్షల మంది హాజరయ్యారు. ఈ సారి గ్రేడింగ్‌తోపాటు మార్కులు ఇవ్వనున్నారు.







**KRIBHCO**
Cooperative and beyond...
క్రిషక్ భారతి కో ఆపరేటివ్ లిమిటెడ్
**తెలంగాణ రాష్ట్రంలో H&T కాంట్రాక్టర్ల ప్రీ క్వాలిఫికేషన్**

రైల్ హెడ్స్ వద్ద బ్లాక్ రేక్స్ ద్వారా అందిన HDPE/BOPP బ్యాగ్‌లలో ఉన్న 25/45/50 కి.గ్రా తూకం కలిగిన ఫెర్టిలైజర్స్ క్లియరింగ్, హ్యాండ్లింగ్, మరియు ఫార్వార్డింగ్, వేర్‌హౌసెస్ వద్ద హ్యాండ్లింగ్ కొరకు మరియు వివిధ రైల్ హెడ్స్ వద్ద కో-ఆపరేటివ్ రీటైల్ పాయింట్లు/ఫీడర్ గోదాములు వగైరా వంటి ఇతర ప్రదేశాలకు తదుపరి రవాణా చేయుట కొరకు తెలంగాణ రాష్ట్రంలో హ్యాండ్లింగ్ మరియు రవాణా కాంట్రాక్టర్ల నుండి ప్రీ క్వాలిఫికేషన్/ నమోదు చేయుటకు KRIBHCO దరఖాస్తు కోరుచున్నది.
ఆసక్తి కలిగిన/ప్రముఖ మరియు నిరూపిత సామర్థ్యంతో మంచి ఆర్థిక స్తోమత గల H&T కాంట్రాక్టర్లు అవసరమైన డాక్యుమెంట్లను Sr. స్టేట్ మార్కెటింగ్ మేనేజర్, తెలంగాణ వారి నుండి లేదా దిగువ తెలుపబడిన మా వెబ్‌సైటు నుండి డౌన్‌లోడ్ చేసుకొని సదరు వాటిని 21-05-2025 తేది సా. 5.00 గం||వరకు లేదా ఆలోగా దాఖలు చేయవచ్చును.
ఏవేని స్పష్టీకరణల కొరకు Sr. స్టేట్ మార్కెటింగ్ మేనేజర్, KRIBHCO వారిని ఏ పని రోజున అయినా ఉదయం 9.30 గం|| నుండి సా|| 6.00 గంటల మధ్య సంప్రదించవచ్చును. దాని పూర్తి విచక్షణ మేరకు అన్ని లేదా ఏదేని దరఖాస్తును తిరస్కరించుటకు లేదా దరఖాస్తు స్వీకరణ తేదీ మరియు/లేదా సమయాలను వాయిదా వేయుటకు/పొడిగించుటకు, దరఖాస్తును స్వీకరించుటకు మరియు/లేదా తెరుచుటకు KRIBHCO హక్కులు కలిగి ఉన్నది. ఈ విషయంలో KRIBHCO వారిదే తుది నిర్ణయము మరియు బద్ధులను చేయును.
ప్రస్తుతము ఉన్న కాంట్రాక్టర్లు కూడా ప్రీ క్వాలిఫికేషన్ కొరకు తాజాగా దరఖాస్తు చేయవచ్చును. ప్రకటన మా వెబ్‌సైట్: www.kribhco.net పైన కూడా దరఖాస్తు నమూనా అండర్‌టేకింగ్ మరియు అఫిడవిట్‌తో పాటుగా లోడ్ చేయబడి ఉన్నది.

**Sr. స్టేట్ మేనేజర్ (Mktg.), క్రిషక్ భారతి కో ఆపరేటివ్ లిమిటెడ్,**
**5-10-193, 2వ అంతస్తు, HACA భవన్, పబ్లిక్ గార్డెన్స్ ఎదురుగా, హైదరాబాద్-500004,**
**ఫోన్ నెం. 040-23237883 & 23230696 (కార్యాలయం)**



**MCEME ARMY PRE-PRIMARY SCHOOL-LALBAZAR, SECUNDERABAD VACANCIES FOR ACADEMIC SESSION 2025-26**

**MCEME Army Pre Primary School, Secunderabad invites application from eligible candidates for :**
1. Activity Teacher (Female) - 02 (Dance - 01, Art & Craft -01)

**QUALIFICATION CRITERIA:** As per AWES, New Delhi, guidelines for selection of Staff of Army Pre Primary Schools.

**ACTIVITY TEACHER (On Adhoc basis):** (A) Must have at least qualified Grade XII through any recognized board CBSE/ICSE/NIOS etc (B) Their selection will be subject to suitability based on experience and knowledge as assessed by the Selection Board. (C) Good communication skills in English is mandatory (D) Age criteria will be below 55 years on the date of appointment.

**NOTE:**
1. Please send your resume to Principal, MCEME Army Pre Primary School, Trimulgherry, Secunderabad-500015 (TS). Email at mcemeapps@gmail.com to reach by **10 May 2025.**
2. Selection Committee Board will be held on **15 May 2025 at 1000hrs** as per AWES, New Delhi guidelines and only eligible candidates will be called for appointment.
3. Candidates having past experience at Army Pre Primary School would be preferred.
4. MCEME Army Pre Primary School comes under the category of unaided Private School and it is not a Govt institution.






మీ పల్సర్‌ని ఎంచుకోండి మరియు ట్రైబ్‌లో చేరండి | డౌన్-పేమెంట్ ₹5 543/-* నుండి ప్రారంభమవుతుంది

| | 125 NEON | NS60 TWIN DISC | NS160 BASE | 220F | N250 |
|---|---|---|---|---|---|
| సేవింగ్స్ | - | - | ₹9 075/- | ₹6 387/- | ₹9 114/- |
| ప్రత్యేక ధర (సేవింగ్స్ తర్వాత) | ₹86 086/- | ₹1 22 720/- | ₹1 30 675/- | ₹1 37 011/- | ₹1 43 629/- |

*ఎక్స్-షోరూమ్ ధర

pulsar DEFINITELY DARING

72198 21111 | BAJAJ SECURE - AMC - ROAD SIDE ASSISTANCE | BAJAJ CREDIT

*నియమ నిబంధనలు వర్తిస్తాయి. *పేర్కొన్న పల్సర్ వేరియంట్‌లకు ఎక్స్-షోరూమ్ ధర. మార్చి 31, 2025 నాటికి పేర్కొన్న పల్సర్ వేరియంట్‌ల ఎక్స్-షోరూమ్ ధరతో పోలిస్తే ధర సవరణ. *పల్సర్ 125 నియాన్‌కు డౌన్-పేమెంట్ అనేది మార్జిన్ మనీలో. మార్జిన్ మనీలో DCC ఛార్జీలు, ప్రాసెసింగ్ ఫీజులు, ఇతర ఛార్జీలు మినహాయించబడ్డాయి మరియు ఇది క్రెడిట్ పారామితుల నెరవేర్పు పై ఆధారపడి ఉంటుంది. ముందస్తు నోటీసు లేకుండా ఏవైనా లేదా అన్ని ఆఫర్‌లను ఉపసంహరించుకునే హక్కు బజాజ్ ఆటోకు ఉంది. నిపుణులచే, నిపుణుల పర్యవేక్షణలో, నియంత్రిత మరియు పరివేష్టిత వాతావరణంలో, సాధారణ ప్రజా లేదా ప్రజా రహదారుల నుండి వేరుగా విన్యాసాలు చేయబడ్డాయి. ఈ విన్యాసాలను అనుకరించడానికి ప్రయత్నించవద్దు మరియు ఎల్లప్పుడూ ట్రాఫిక్ మరియు భద్రతా నియమాలను పాటించండి. నిర్దిష్ట మోడళ్లలో మరియు నిర్దిష్ట రాష్ట్రాల్లో ఏఎంసి అందుబాటులో ఉంది. మరిన్ని వివరాల కోసం బజాజ్ డీలర్‌తో తనిఖీ చేయండి. రోడ్ సైడ్ అసిస్టెన్స్ మూడవ పక్షాల ద్వారా అందించబడుతుంది మరియు వారి నిబంధనలు నిబంధనలకు లోబడి ఉంటుంది.

**Authorised Dealers For Bajaj Auto Ltd.:** Amberpet SRI VINAYAKA BAJAJ 9133425299, Bahadurpura SRI VINAYAKA BAJAJ 9393745666 • Begumpet SRI VINAYAKA BAJAJ 9390459666 • Chandanagar VARUN BAJAJ 8297544420 • Dilsukhnagar SRI VINAYAKA BAJAJ 9391770116 • ECIL SELECT AUTOMOBILES 8008104461 • NAMPALLY SRI VINAYAKA BAJAJ 9642488833 • Erragadda MGB BAJAJ 8978865666• Habsiguda SELECT BAJAJ 8008104400 • Hydernagar JNTU SELECT AUTOMOBILES 9154292284 • Kachiguda SRI VINAYAKA BAJAJ 9030030280 • Suchitra VVC Motorcycle 8143690900, 8143690900 • Kondapur VARUN BAJAJ 8297544408 • Kukatpally Y Jun SELECT AUTOMOBILES 9154292288 • LB Nagar SRI VINAYAKA BAJAJ 9948222455 • RC Puram VARUN BAJAJ 8297544405 • RP Road DECCAN BAJAJ 9948884427 • Tirumalgiri SELECT AUTOMOBILES 8008104466 • Tolichowki ABHINANDAN BAJAJ 8008803761 • Uppal SELECT BAJAJ 8008100966 Vidyanagar SRI VINAYAKA BAJAJ 9393836388, Malkajgiri SELECT BAJAJ 8008104445, Anandbagh SELECT BAJAJ 9154802444, Jagadgirigutta SRI VINAYAKA BAJAJ 9154292300, Pragathinagar SELECT BAJAJ 9154292288, Miyapur Bachupally SELECT BAJAJ 8341124434 **Authorised Service Centre:** ALWAL 9441799486, AMBERPET 9133425299,, ATTAPUR 8008803765, BALAPUR 9949256471, BALANAGAR 9246115566, BN REDDY COLONY 9989652503, BODDUPAL 8008104449, CHANDRAYANGUTTA 9885647692, Chegunta 9440104103, Dubbak 9885392866, DMRL'X'ROAD 9849300124, GAJWEL 9848347349, GHATKESAR 7032141444,HAYATH NAGAR 9010115299, IBRAHIMPATNAM 9912299916, IDPL COLONY 9246260803, Isnapur 6303910598, Keesara 9948260156, LUNGER HOUSE 9885562687, MADHAPUR 9581291777, MALAKPET 9000228558, MALKAJGIRI 8008104445, MEDAK 9292602222, MEDCHAL 9440442588, MEERPET 9949523333, METTUGUDA 9000049373, MOOSAPET 9989192111, MUSHEERABAD 9160599998 , NAGARAM 6301212199, Narayankhed 9000110040, NARSAPUR 9440033366, , PARIGI 8297544414,*RAMAYAMPET 9848444434, Rampally 9912228337, SADASIVPET 9701432786, SAINIKPURI 9652040129 , SANGAREDDY 8297544409, SHAMSHABAD 9100793093 , SHANKARPALLY 9949022233, Shapur 9246260802, SIDDIPET 9133309650 , Somajiguda 9848295965, SURARAM 9848295965, TANDUR 8297544419, TEMPLE ALWAL 9000055318, THUMKUNTA 9985731111, VIKARABAD 8297544413, Yousufguda 9949949112, ZAHEERABAD 9390114860, KARMANGHAT 9908886782, Manikonda ABHINANDAN BAJAJ 9100988102, Toopran VVC Motorcycle 9154311773 • Gandimaissamma VVC Motorcycle 9154311772, Nallagandla Varun Motors 9581429111, JOGIPET, SRI SAI SAGHAMESWARA MOTORS 967620406.